
మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి


వెంకటాపురంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్


మౌలాలిలో హజ్రత్ అలీ దర్గాను బీఆర్‌ఎస్ నాయకుడు గుడిమెట్ల సూర్యనారాయణరెడ్డి, మర్రి లక్ష్మారెడ్డి తదితరులు


అల్వాల్‌లో కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి

మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

- మల్కాజిగిరిలో జోరందున్న బీఆర్‌ఎస్ ప్రచారం
- బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

అల్వాల్: రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా మల్కాజిగిరిలో భారీ మెజార్టీతో బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తారని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా గురువారం ఆయన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వెంకటాపురంలో..

మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. గురువారం ఆయన వెంకటాపురం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.




నేరేడ్‌మెట్‌లో మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి

నేరేడ్‌మెట్ డివిజన్‌లో..

నేరేడ్‌మెట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమని మర్రి మమతారెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి సర్కిల్ బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జి తేందర్‌రెడ్డి, కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

అల్వాల్‌లో..

అల్వాల్‌లో స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కార్పొరేటర్


ఇంటింటికీ ప్రచారంలో పీర్జాదిగూడ కార్పొరేటర్ తూముకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్‌రెడ్డి

మేడిపల్లి: మేడ్చల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పీర్జాదిగూడ 13వ డివిజన్‌లో గురువారం మేడ్చల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి విజయం కోసం పీర్జాదిగూడ కార్పొరేటర్ తూముకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేస్తూ కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ఓటర్లకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 13వ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

ఘట్‌కేసర్: ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చౌదరిగూడ ఎంపీటీసీ పులికంటి భాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు శాఖల అధికారులు సమస్యల పరిష్కారంలో అశ్రద్ధ చూపుతున్నారని అన్నారు. వెంకటాపూర్‌లో తాగునీరు, విద్యుత్ సమస్యలు రాజ్యమేలుతున్నాయని ఎంపీటీసీ రామారావు ముదిరాజ్, మాదారంలో ఎప్పుడు కరెంటు వస్తదో, రాదో తెలియని అయోమయంలో ఉన్నామని, గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని సర్పంచ్ యాదగిరి కోరారు. ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జంగమ్మ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కావడంతో మెజార్టీ నాయకుల నిర్ణయం మేరకు ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎంపీడీఓ అరుణారెడ్డి, ఎంపీఓ నందకిశోర్, ఎంపీటీసీలు సరళముదిరాజ్, వినోద, రామారావుముదిరాజ్, సర్పంచులు మంగమ్మ, యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు ఎక్బాల్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

కీసర: ప్రభుత్వ స్థలాలు, అసైన్డ్ స్థలాలను అన్యాక్రాంతం చేసేందుకు యత్నించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని కీసర తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని యాద్గార్‌పల్లి ఈస్ట్ సర్వే నంబర్–201లోని అసైన్డ్ స్థలాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను గురువారం జేసీబీ సహాయంతో కూల్చివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమైపోవడంతో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ స్థలాలతో పాటు, అసైన్డ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టాలని యత్నిస్తున్నారని, అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు, అసైన్డ్ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

మేడ్చల్‌రూరల్: రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం డబిల్‌పూర్ గ్రామానికి చెందిన భరత్(25) గురువారం ఉదయం గ్రామ పరిధిలో ఉన్న రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భరత్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియలేదు.

లక్ష్మన్న ఎక్కడికి వెళ్లినా.. ఆదరణ


హబ్సిగూడలో ఎన్నికల ప్రచారంలో ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా అదే ఆదరణ, అంతే ఆప్యాయత.. ఇది ఉప్పల్ ప్రజల్లో లక్ష్మారెడ్డికి ఉన్న స్థానం. ఉప్పల్‌కు వచ్చినా, హబ్సిగూడకు వెళ్లినా, నాచారం ప్రాంతానికి వెళ్లినా అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదే ఆదరణ. పూలమాలలు, మంగళ హారతులతో నుదుట వీర తిలకం దిద్దుతున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్న తపన అందరిలోనూ కనిపిస్తోంది. మహిళలు అయనను సొంత అన్నలా భావిస్తున్నారు.

లక్ష్మారెడ్డికి అత్యధిక మెజార్టీ..

కుషాయిగూడ: ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ నుంచి అత్యధిక మెజార్టీ అందిస్తామని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురవారం ఆయన డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు లబ్ధిపొందారన్నారు. సుఖేందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, దేవేందర్, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, కాళిదాసు, నవీన్, యాదిరెడ్డి పాల్గొన్నారు.

ఆగం కావొద్దు.. హ్యాట్రిక్ ఇవ్వండి..

హబ్సిగూడ: ఎన్నికలు వచ్చాయని ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాయ మాటలు నమ్మి ఆగమైపోవద్దని, కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే కేసీఆర్‌కు హ్యాట్రిక్ ఇవ్వాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం హబ్సిగూడలో ఆయన పర్యటించారు.


బండారి లక్ష్మారెడ్డితో స్థానిక మహిళలు


దత్తాత్రేయనగర్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

బీఎల్‌ఆర్‌కు నాచారంవాసుల మద్దతు..

మల్లాపూర్: బండారి లక్ష్మారెడ్డికి నాచారం శ్రీసాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శ్రీసాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. బీఆర్‌ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో బీఎల్‌ఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వినతి పత్రం ఇచ్చారు.

అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ హవా


కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న ఉప్పల్ నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎక్కడ చూసినా హస్తం గుర్తు హవా పెరుగుతోందన్నారు. దాదాపు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డిని కలిసిన నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

చిలుకానగర్, హబ్సిగూడ డివిజన్లలో..

ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోరుతూ గురువారం చిలుకానగర్, హబ్సిగూడ డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యం

కుషాయిగూడ: సంక్షేమం, అభివృద్ధితో సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.ఎస్.బోస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని సౌత్, నార్త్ కమలానగర్, ఏఎస్‌రావునగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎన్.శంకర్‌రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, లక్ష్మీనారాయణ, ఎల్లేశ్, నర్సింహ, సాయిలు, శకుంతల, సుమశ్రీ, రవళి, మృణాళిని, సంధ్య, దీప్తి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని ఉప్పల్ కార్పొరేటర్ రజితారెడ్డి అన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆమె చర్లపల్లిలో ప్రచారం నిర్వహించారు.


చర్లపల్లిలో ఉప్పల్ కార్పొరేటర్ రజితారెడ్డి ప్రచారం


మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ వస్తేనే సంక్షేమానికి పెద్దపీట

మల్లాపూర్: డివిజన్ పరిధిలోని ఎస్వీనగర్, నాగలక్ష్మీనగర్, బ్రహ్మపురికాలనీ, మీనానగర్, గ్రీన్‌హిల్స్ కాలనీలో నెమలి అనిల్ ఆధ్వర్యంలో ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

రానున్నంది కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ నేత బెల్లం శ్రీనివాస్ అన్నారు. బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



అవినీతి రహిత పాలన బీజేపీకే సాధ్యం


హెచ్‌బీకాలనీలో టీ కలుపుతూ ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

కుషాయిగూడ: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన బీజేపీకే సాధ్యమని ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. చెప్పులు కుడుతూ, టీ కలుపుతూ ఆప్యాయంగా పలకరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోందన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కేంద్రం ఏమీ చేయడం లేదంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఉప్పల్‌లో తాను ఎమ్మెల్యేగా కొనసాగిన సమయంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు రాంప్రదీప్, ఎనుముల మహేష్‌కుమార్, బంగి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజల మద్దతు కమలం గుర్తుకే..

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గం ప్రజలంతా కమల పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని ఉప్పల్ బీజేపీ ఎంబీసీ చైర్మన్ సంగిశెట్టి రవీంద్రసాగర్ అన్నారు. ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు మద్దతుగా మల్లాపూర్ బ్యాంక్ కాలనీలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆంజనేయులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.


చెప్పుల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న ప్రభాకర్


బ్యాంక్ కాలనీలో సంగిశెట్టి రవీంద్రసాగర్ తదితరులు

ANNEXURE 43
(CHAPTER 3, PARA 3,8)
FORMATs C-1 TO C-3
Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal case:
(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **HANUMANTH RAO MYNAMPALLY,** 1-11-57, Golnaka Alwal.
Name of Political Party : **CONGRESS** (Independent candidates should write "Independent" here)
Name of Election : **TSLA - 2023**
*Name of Constituency : **MALKAJGIRI - 044**

I HANUMANTH RAO MYNAMPALLY (name od candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Pending Criminal Cases			Details about cases of conviction of criminal offences	
	Name of Court	Cases No. and status of case	Section(s) of the Acts concerned & brief description of offence(s)	Name of Court & date (s) of order (s)	Description of offence(s) punishment imposed
1.	XXII Addl. Metropolitan Magistrate, at Medchal	Cr.No.212/2021 Under investigation	Sec. 353 R/w.34 of IPC, Section 3 of PDPP Act. Deferring public servant from duty and damage of cell phone of SIP	NIL	NIL

HANUMANTH RAO MYNAMPALLY, MALKAJGIRI - 044